NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
సోమవారం 07-10-2024
05



## బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 6.



పెద్దదోర్నాల మండలం కటకానిపల్లె గ్రామంలో వెలసిన అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు ఆదివారం దర్శనమిచ్చాయిచ్చారు. కటకాని పల్లె గ్రామంలో బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో వెలసిన అమ్మవారికి,పల్నాడు జిల్లా,వినుకొండ మండలం, అ%శీ%దుగుల కొత్తపాలెం గ్రామ వాస్తవ్యులు అందు గులపాటి. అప్పారావు,శ్రీమతి సుజాత కుమారులు శివ నాగ మల్లికార్జున రావు, మరియు కిషోర్( కెనడా) వీరు మకర తోరణం,మరియు ఆభరణాలు బహుకరించారు. వీరి కి బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ వారు కోరారు. అమ్మవారికి ఆలయ పూజారి వెలుదండ. నాగేశ్వరరావు వేద మంత్రాలతో కుంకుమభిషేకం, లలిత సహస్రం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు,మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల త్రిపుర సుందరి దేవి ఆలయ కమిటీ, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో బ్రమరాంబికా దేవి భక్తులకు దర్శనం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 6.

పెద్దదోర్నాల మండలం వై. చెర్లపల్లి గ్రామం మోట్ల మల్లికార్జునపురం నందు వెలసిన భ్రమరాంబికా దేవి సిద్ధ మల్లికార్జున స్వామి కి దేవీ నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు ఆదివారము అన్నపూర్ణ దేవిగా భ్రమరాంబికా దేవిభక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి పెద్దదోర్నాల వాస్తవ్యులు ఉభయ దాతలు ఊటుకూరి. మహేష్ దంపతులు, మేడ బలిమి శ్రీనివాసరావు దంపతులు, సుధ, యశ్వంత్, దుష్యంత్,ప్లానింగ్ ఇంజనీరు, మేఘ ఇం జనీర్, వెలుగొండ ప్రాజెక్టు టన్నల్ఇంజనీర్, ఇరువురు దంపతులు అమ్మవారికి,ఆలయ పూజారి అశ్విని కుమార్ వేద మంత్రాలతో,కుంకుమభిషేకం, ఖడ్గ సోత్రము, లలిత సహస్రము లతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు,గౌరవ ఆధ్యక్షులు, తదితరులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అలంకరణలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 6.



పెద్ద దోర్నాల మండలం, వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానములో గాయత్రీ దేవి అలం కరణలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆదివారము భక్తులకు దర్శనమిచ్చారు. దోర్నాల గ్రామ వాస్తవ్యులు ఉభయ దా తలు నిమిత్తము, ఆలయ పూజారి బి. రాంప్రసాద్ శర్మ. వేదమంత్రాలతో లలిత సహస్రం, కుంకుమాభిషేకం, పూలాభిషేకంలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి లలిత సహస్ర, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, మహిళలు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి



ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది :

ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ మేరకు ఆదివారం విశాఖపట్నంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కలిసి వినతిపత్రం అందజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. ఆక్వా రైతుల సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు స్పష్టం చేసిన వ్యవసాయ శాఖ మంత్రి అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆక్వాసాగు చేసే రైతులందరికి విద్యుత్తును రాయితీపై యూనిట్ ధర రూ: 1.50 పై కి అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు.గత తెలుగుదేశం ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మర్‌లను మంజూరు చేసి ఆక్వాకల్చర్ పరిశ్రమను ప్రోత్సహించి, తద్వారా ఉత్పత్తి స్థాయిలను పెంచడంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గుర్తుచేశారు కానీ దురదృష్టవశాత్తు గత వైకాపా ప్రభుత్వం ఆక్వా కల్చర్ జోన్‌లో ఉండాలనే షరతుకు లోబడి 10 ఎకరాల కంటే తక్కువసాగు కలిగి ఉన్న ఆక్వా లబ్ధిదారులకు మాత్రమే అమలు చేయడంతో ఆక్వా రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సిన దుస్థితి తలెత్తిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత వైకాపా ప్రభుత్వం తీరును ఎండగట్టారు..రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రస్తుత నూతన కూటమి ప్రభుత్వం ఆక్వా లబ్ధిదారులకు విద్యుత్ సబ్సిడీని పునరుద్ధరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కొత్త విద్యుత్ లైన్లు వేయాలని, నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత నిబంధనలను సడలించి ఎలాంటి ఆంక్షలు లేకుండా మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సంఘం ప్రతినిధుల తరఫున తాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కోరగా సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.ఆక్వా చెరువుల జోన్స్ మరియు చెరువుల పరిమాణలతో సంబంధం లేకుండా విద్యుత్ సబ్సిడీ యూనిట్ ఒక్కంటికి రూ: 1.50 లుకు సరఫరా చేయడానికి మరియు కొత్త విద్యుత్ లైన్లు వేయడం మరియు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటుకు సంబంధించి ఆక్వాను పునరుజ్జీవింపజేసే అంశాన్ని పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రిని తాను అభ్యర్థించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఏపీ ఆక్వా పరిశ్రమకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తక్షణమే చర్యలు చేపట్టి దేశంలోనే ఆక్వా రంగాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

## నేను లోకల్ ...నన్ను ఎవడు ఏం చేయలేడు అంటున్న ఉద్యోగి..?

**వెలుగు సిబ్బంది మహిళ పై నిత్యం భౌతిక,మానసిక హింస...**
**దోర్నాలలో మహిళకు వృత్తిపరమైన భద్రత కరువైంది...**
**మహిళా సిబ్బంది పై ఎన్డీఏ కూటమి నేతలు వేధింపులు...**
**సాక్షాత్తు ఇన్చార్జి ఎరిక్షన్ బాబు జోక్యం చేసుకున్న ఆగని వేదింపులు...**
**నీ ఉద్యోగం ఉండాలటే..రూ.50వేలు ఇవాల్సిందే అంటున్న క్షేత్రస్థాయి అధికారి...**
**మహిళ సిబ్బంది పోస్టును రెండు భాగాలుగా చేసి ఇప్పటికే అమ్ముకున్న అధికారి...**
**మహిళ కలెక్టర్ చొరవతోనైనా మహిళ సిబ్బందికీ న్యాయం జరిగేనా..?**

బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ ) : నీలగిరి వార్త

మహిళా ఉద్యోగులకు భద్రత కరువైంది. కార్మికుల నుంచి అధికారిణి వరకు కీచకుల నుంచి మానసిక,లైంగిక వేధింపులు తప్పడం లేదు.పని ప్రదేశాల్లో మహిళల పై లైంగిక వేధింపుల




(నివారణ,నిషేధం,పరిష్కారం)చట్టంను పక్కాగా అమలు చేయాల్సిన ప్రతిచోట తరచూ ఏదో ఒక చోట ఘటన వెలుగులోకి వస్తూనే ఉంది.ప్రకాశంజిల్లా దోర్నాల మండల పరిధిలో డీఆర్‌డిఏ వెలుగు మహిళ(వివోఏ) సిబ్బంది పై క్షేత్రస్థాయి అధికారి ఒకరు నిత్యం భౌతిక,మానసిక హింసకు గురిచేస్తూ మహిళ ఉద్యోగ భద్రత పై ఉక్కుపాదం మోపుతూ అడిగినకాడికీ పైసలిస్తేన్నే ..నీ ఉద్యోగం ఉంటుంది..లేదంటే ఇంక అంతే సంగతులు..అంటూ ఇతను ప్రభుత్వ ఉద్యోగ నియమ నిబంధనాలకు విరుదంగా ట్రాన్స్ ఫర్ లిస్టులో కాసులిచ్చి మారి పోస్టు స్థానచలనం సొంత మండలాన్నికే వేయించుకున్నాడు. వచ్చిన్న నాటి నుండి ధనార్జన్నే ధేయ్యంగా విధినిర్వహణ చేస్తూన్నే ఇతర సిబ్బందికీ తలనొప్పిగా మారిన్నాడు.ఈ అధికారి అలవాటులో భాగంగాన్నే వెలుగు సిబ్బంది మహిళ పై నిత్యం భౌతిక, మానసిక హింసకు గురిచేస్తూన్నే,నీ ఉద్యోగం ఉండాలటే రూ.50వేలు ఇవాల్సిందే అంటూ మహిళ సిబ్బందిని వేదింపులకు గురిచేస్తున్నాడు...ఈ క్రమంలోనే అమె యర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు వద్దకు వెల్లి మరి మహిళా సిబ్బంది తనకు జరుగుతున్న అన్యాయం పై తెలపగా,తక్షణమే స్పందించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గుడూరి ఎరిక్షన్ బాబు సంబంధిత క్షేత్రస్థాయి అధికారికి చరవాణి ద్వారా మహిళా సిబ్బంది ఉద్యోగ భద్రతకు



ఆటంకం కలిగించకుండా ఎప్పటి లాగానే ఆమెనే కొనసాగించాల్సిందిగా తెలియజేసినప్పటికీ,ఈ యొక్క డి ఆర్ డి ఏ వెలుగు క్షేత్రస్థాయి అధికారికి మాత్రం ఆయన పంద మార్చుకోకపోగా, టీడీపీ ఇంఛార్జ్ చెప్తే నేను చెయ్యాలా..? చెయ్యకపోతే ఏం చేస్తాడు..?మీ ఇంచార్జి..?అంటూ ఆమెను దోర్నాలలో గల వెలుగు కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఈ అధికారి మహిళా సిబ్బందిని నిత్యం భౌతికంగా, మానసిక హింసకు గురి చేయడం మొదలుపెట్టాడు. అయినప్పటికీ ఈ యొక్క మహిళ సిబ్బంది తన విధిని అంకిత భావంతో, అంతఃకరణ శుద్ధితో చేపడుతున్నప్పటికీ,ఆన్లైన్ వెలుగు సిబ్బంది జాబితాలో ఏకంగా ఆమె పేరును తొలగించడం జరిగింది.జిల్లా మేజిస్ట్రేట్ ఓ మహిళ అధికారి కావునా ఈ ఉథాంతం పై తక్షణమే స్పందించి నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి తద్వారా ఈ మహిళా సిబ్బందికీ సత్వరమే న్యాయం జరిగేలా చూడాలంటూ ప్రజా సంఘాల వారు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు.

## ఎర్రగొండపాలెంలో కల్తీ పెట్రోల్ అమ్మేస్తున్నారు..!

**పెట్రోల్,డీజిల్‌లో జోరుగా కల్తీ..?**
**లీటరుకు 970 ఎంఎల్ పెట్రోలే..?**
**ఇంధనం..కల్తీమయం..!**
**కొలతల్లో తేడాలు..?**
**ట్యాంకుల్లోకి చేరుతున్న నీళ్లు..?**
**పారదర్శకతకు పాతర..!**
**ఆందోళనలో వినియోగదారులు..?**
**పెట్రోల్ రేట్లే కాదు బంకులు షాకిస్తున్నాయి..!**
**ఎలక్ట్రిక్ చిప్‌లతో మాయాజాలం..?**

బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

ధనార్జనే లక్ష్యంగా..కొందరు బంకు యజమానులు పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తూ జేబులు నింపుకుంటుండగా..నిబంధనలకు పాతరా వేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఈ కల్తీ పెట్రోల్, డీజిల్ వాడకంతో వాహనాలు మొరాయించడం..వాటి లైఫ్ టైం తగ్గిపోవడంతోపాటు రిపేర్ చేయించేందుకు వెళ్తే షోరూంలలో రూ.వేలల్లో వినియోగదారుడి జేబుకు చిల్లు పడుతుంది. దీనిపై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి.ఇలాంటి సంఘటనే ప్రకాశంజిల్లా పరిధిలోగల కొక్కొలులుగా వివిధ పెట్రోల్ బంక్‌లో తరుచుగా చోటుచేసుకుంటున్నాయి.

**బంక్‌ల మాయాజాలం..?**

ఇదిలా ఉంటే పెట్రోల్ బంక్‌లు తమ మాయాజాలాన్ని ప్రదర్శిస్తున్నాయి. కొలతల్లో తేడా ఉండటంతో వినియోగదారుడు




నష్టపోవాల్సి వస్తోంది.నాణ్యత విషయంలో,రీడింగ్‌లో తేడా ఉండటం వంటివి జరుగుతున్నాయి.పెట్రోల్,డీజిల్ కల్తీ కూడా సాధారణంగా మారిపోయింది.దీని వల్ల వాహనాలు చెడిపోయి మరమ్మతులకు వేలాది రూపాయలు వెచ్చించాల్సివస్తోంది. పెట్రోల్ కల్తీ ఉన్నట్లుగా అనుమానం ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.అలా అని మీరు మోసానికి గురైనట్లు కాదు.. కాబట్టి ఇందుకు పరిష్కారం కూడా ఉంటుంది.మీ హక్కులు ఏంటో తెలుసుకోండి... నీలగిరి వార్త దినపత్రిక ద్వామి సమాచారం మీ చెంతకే..వీక్షించండి...మెక్కోండి..
ఎలక్ట్రిక్ వెహికల్స్ విద్యుత్ వేగంతో దూసుకొస్తున్నాయి. మార్కెట్‌ను ఆక్రమించే రెడీ అవుతున్నాయి.అలా అని పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గడం లేదు.ప్రతి నెలా పెరుగుతూనే పోతోంది. మన దేశంలో ముడి చమురు లభ్యత తక్కువ. అందుకే మనం 80 శాతం దిగుమతి చేసుకుంటాం.క్రూడ్ రేటు, దిగుమతి సుంకాలు,రవాణా చార్జీలు,ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్, డీలర్ మార్జిన్ ఇలాంటి ట్యాక్సులు అన్ని కలుపుకోవడం వల్ల పెట్రోల్, డీజిల్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి.ఇలాంటి సమయంలో మనం ఫిల్లిగ్ చేయించుకున్న పెట్రోల్ కల్తీ అని తక్కువగా వచ్చిందనే అనుమానాలు సహజం.తాము ఏదో ఒక పెట్రోల్ పంపులో మోసపోయామని లేదా ఏదైనా ఫ్యూయల్ స్టేషన్‌లో ఇంధనం నాణ్యత లేదని లేదా ఇంధన కొలత ఎక్కడో తక్కువగా ఉందని మీరు చాలా మంది చెప్పడం తరచుగా వింటూ ఉంటారు.. కొన్నిసార్లు మీరు కూడా ఎప్పుడూ అలా భావించి ఉండకపోవచ్చు.ఈ ఫిర్యాదుల్లో చాలా వరకు నిజం కూడా ఉంది.అటువంటి పరిస్థితిలో చాలా మంది ఏమీ చేయరు.ఆ ఇంధన స్టేషన్‌కు వెళ్లడం మానేస్తారు.కానీ అలాంటి పెట్రోల్ పంపులో ఇంధనాన్ని నింపుకోవడం మానేయడం కాదు మనం చేయాల్సింది.ఎక్కడైతే అనుమానం వచ్చిందో అక్కడే దానికి పరిష్కారం వెతుకాలి.కల్తీని ప్రశ్నించేహాహక్కు ప్రతి వినియోగదారుడికి ఉంటుంది.అయితే ఎలా పెట్రోల్ పంపు యాజమాన్యంను ప్రశ్నించాలి. ఇలా జరిగే మోసాల గురించి ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం..

**పెట్రోల్ పంపులో కస్టమర్ హక్కులు ఏంటి..?**

వాహనదారులు ఏదైనా ఇంధన స్టేషన్‌లో మీ వాహనంలో నింపుతున్న పెట్రోల్ లేదా డీజిల్,దాని నాణ్యతలో కొంత లోపం ఉందని మీరు భావిస్తే, ఇంధన నాణ్యతను తనిఖీ చేయడానికి మీకు పూర్తి హక్కు ఉంటుంది.దీని కోసం,మీరు పెట్రోల్ పంప్ ఉద్యోగి లేదా మేనేజర్ నుంచి పరీక్ష కోసం ఫిల్టర్ పేపర్‌ను అడగవచ్చు.పెట్రోల్ పంపులో మీకు అందించబడుతున్న ఇంధనం పరిమాణం సరైనది కాదని మీరు అనుమానం ఉంటే లీటర్ జార్ ద్వారా ఇంధనం..ఖచ్చితమైన మొత్తాన్ని కొలవడానికి మీకు పూర్తి హక్కు ఉంటుంది.మీరు మీ వాహనంలో పెట్రోల్ లేదా డీజిల్ నింపినప్పుడల్లా,ధృవీకరించబడిన ఇంధన రశీదు లేదా నగదు మెమోను అడిగే హక్కు మీకు ఉంటుంది. దీనికి పెట్రోల్ పంప్ మేనేజ్‌మెంట్ నిరాకరించదు.మీరు పెట్రోల్ లేదా డీజిల్ కొనుగోలు చేసినప్పుడు,దాని సాంద్రత గురించి సమాచారాన్ని ఖచ్చితంగా తెలుసుకోవచ్చు.అది వెండింగ్ మెషీన్‌లో కనిపిస్తుంది.మీరు మెషీన్‌లో ఈ సమాచారం కనిపించకపోతే మీరు దాని గురించి ఫిర్యాదు చేయవచ్చు.ఇది కాకుండా, మీరు పెట్రోల్ పంపులో మీ కారు టైరుకు గాలి, టాయిలెట్, తాగునీరు, ప్రథమ చికిత్స వస్తు సామగ్రి వంటి కొన్ని ఉచిత సౌకర్యాలను కూడా ఉచితంగా పొందవచ్చు.

## తూనికలు కొలతల శాఖా బ్రతికే ఉందా..?

**తూనిక రాళ్లు..కాటాలకు వేయని సీళ్లు..?**
**ఎర్రగొండపాలెంలో అడ్రస్ లేని అధికారులు..?**
**అడ్డూఅదుపు లేని మోసాలు..!**
**మార్కెట్ మోసాల పై పర్యవేక్షణ ఏదీ.?**
**విచ్చల విడిగా మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులు..?**
**చట్టం తెలియక వినియోగదారులంతా తికమక..!**

బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

హత్యలు,దొంగతనాలు,దోపిడీలు,దాడులు జరిగినపుడు తక్షణం స్పందించే తత్వం అంతకంటే తీవ్రమైన సంఘటనలు జరిగినపుడు మాత్రం చాలామందిలో ఉండటం లేదు.అదేదో మనకు పట్టనట్టు వ్యవహరిస్తుంటాం.స్వల్ప విషయాల్లో పట్టింపు లేకపోవడం మిగిలిన విషయాల్లో ఉదాసీనతకు దారి తీస్తుంది. దీనికి కారణం ఆయా అంశాల పై సమగ్ర అవగాహన లేదా ఆసక్తి లేకపోవడమే.నకిలీ వైద్యులు,నకిలీ కరెన్సీ నోట్ల పంపిణీ, దేశవ్యతిరేక నేరాలు,సైన్యానికి సంబంధించిన నేరాలు, ప్రజా సంక్షేమాన్ని భంగపరిచే నేరాలు,ప్రభుత్వ ఉద్యోగులకు




సంబంధించినవి, ఎన్నికల నేరాలు,అధికారిక ఉత్తర్వులను ఉల్లంఘించడం,అబద్ధపు సాక్ష్యాలు,నాణాలు, స్టాంపులకు సంబంధించిన నేరాలు, తూనికలు-కొలతలకు సంబంధించిన నేరాలు,ప్రజారోగ్య నేరాలు,భయోత్పాతాన్ని కలిగించడం, అనుమానాలు,అవమానాలు వంటి కేసుల గురించి వినడమే తప్ప స్వయంగా స్పందించేది చాలా తక్కువ.ఎన్నికల సమయంలో అభ్యర్థుల ప్రలోభాల పై దృష్టిపెట్టడం..చట్టం దృష్టిలో ఎంత తప్పు చేస్తున్నామో కొంత మందికి స్పృహ ఉండటం లేదు. కల్తీ విషయాన్ని ప్రభుత్వమే చూసుకోవాలనే ధోరణి కొనసాగడం వల్ల కల్తీ మహమ్మారులు ఎక్కువయ్యాయి.పళ్లు,కాయగూరలు, మాంసం, నూనెలు,పప్పులు,గరం మసాలా వంటి నిత్యా వసరాల కల్తీకి హద్దేలేకుండా పోయింది. వీటన్నింటికీ సంబంధించి ఎన్నో చట్టాలు,శిక్షలు చాలా స్పష్టంగా ఉన్నా వాటి పై అవగాహన లేకపోవడంతో రోజూ తినే ఆహార పదార్థాల్లో కల్తీని సైతం నిలదీయలేకపోతున్నాం.దీనివల్ల సగటు వినియోగదారుడు నిరంతరం మోసపోతూనే ఉన్నాడు.వీటిని నియంత్రించగల వ్యాపారులు చేష్టలుడిగి చూస్తున్నారు.లేనిపోని సాకులు చెబుతూ నామమాత్రంగా దాడులకు చేసి చేతులు దులుపుకుంటున్నారు. మొన్న ఒంగోలులో గల సంతలో ఒక వినియోగదారురాలు కిలో టమాటాలు కొని పక్క షాప్ లో తూకం వేసి చూడగా అరకిలోనే ఉన్నాయంటూ..ఈ విషయం పై సదరు వ్యాపారిని నిలదీస్తే దౌర్జన్యానికి ఒడిగడుతున్నారని ఆ మహిళ వినియోగదారురాల పై గొడవకు దిగడంతో ఆమె ఈ విషయం పై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని విచారం వ్యక్తం చేయడం గమనార్హం.ఈలాంటి పలు రకాల నిత్యవసర సరుకుల దుకాణాలలో నిత్యం వినియోగదారులు తూనికలు-కొలతలలో దోపిడికి గురవుతున్నరంటూ పలువురు " నీలగిరి వార్త "దినపత్రిక ప్రతినిధితో వాపోయారు.అసలు ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది, ప్రజలకు రక్షణగా ఉండి,సంఘంలో దళారుల వల్ల జరుగుచున్న మోసాలను అరికట్టి ప్రజలకు అండగా ఉండాల్సిన ఆధికార యంత్రాంగం పూర్తిగా విఫలమవడమే కాక దళారి వ్యవస్థకు లోంగిపోయి సమాజంనికి పట్టిన చీడలా ఇప్పటికైన తెలంగాణ ప్రభుత్వం స్పందించి తూనికల కొలతల అధికారుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం పై జిల్లా పరిపాలన యంత్రంగం ఇప్పటికైనా స్పందిం చలంటూ వినియోగదారులు వాపోతున్నారు.

# మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన శామ్యూల్ కార్తీక్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేకశ్రద్ధా పెట్టిన నేపథ్యంలో క్యాన్సర్ పై అవగాన కోసం స్వచ్ఛంద సంస్థ గ్రేస్ ఫౌండేషన్ వారు ఆదివారం నాడు శేరిలింగంపల్లి డివిజన్ లోని బాలయోగి స్టేడియం లో నిర్వహించిన రన్ ఫర్ గ్రేస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర చలనచిత్రం రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి పార్టీ పక్షాన స్వాగతం పలికిన స్థానిక 106 శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ సామ్యూల్ కార్తీక్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్యాన్సర్ పై విశిష్ట సేవలు అందిస్తున్న డా. చిన్న బాబు ను ప్రత్యేకంగా అభినందిస్తూ యువత క్రీడలపట్ల ఆసెక్తిని పెంచుకోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎం.డి సజ్జనార్, సైబరాబాద్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్ తో పాటు పలువురు అంతర్జాతీయ మారథాన్ క్రీడాకారులు, వైద్యులు, సినీ తారలు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు సైబర్ నేరాల అవగాహన గోడపత్రిక



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణలో ఉన్న వివిధ గ్రామీణ డాక్టర్ల సంఘం అది నాయకులు తమ తమ సంఘాల డాక్టర్ల ద్వారా పల్లె పల్లెకు సైబర్ నేరాల గురించి వారి దగ్గరకు వచ్చిన రోగులకు వారి బంధుమిత్రులకు అర్థమయ్యే విధంగా పోస్టర్ను వారి వారి క్లినిక్ లో ఉంచుతామని హామీ ఇచ్చారు.త్వరలో నేరాల పై అవగాహన 50వేల పోస్టర్లు ప్రింట్ వేయాల్సి వస్తుంది..., 6 లక్షల వరకు ఖర్చు వస్తుంది, కొన్ని ఫార్మసీ కంపెనీలు లేదా ఇన్సూరెన్స్ కంపెనీలు లేదా ఇతర సంస్థల ముందుకు వస్తాయని ఆశిస్తున్నాము. నీకు తెలిసి ఎవరైనా సమాజ హితులు ఉంటే చెప్పండి వారి సంస్థ పేరు మీద ఈ పోస్టర్లను, వారు చెప్పిన ఏరియాలో పెంచుతామని తెలిపారు. ఈ సమావేశానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నకు, వారి మిత్ర బృందానికి ధన్యవాదాలు పోతిరెడ్డి మాధవరెడ్డి సైబర్ యోధుడు తెలిపారు.

# కొనసాగుతున్న శరన్నవరాత్రులు

**4వ రోజు లలిత త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం**

**పూజలో పాల్గొన్న దంపతులు పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**మధ్యాహ్నం అన్నప్రసాదం వితరణ**

**దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలి**

**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రులు**



దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్‌లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం దుర్గామాత లలిత త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిందని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల దనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు దంపతులు పెద్ద ఎత్తున హాజరై పూజలో పాల్గొన్నారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు మధ్యాహ్నము అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల ధనయ్య ,ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు, లతోపాటు నీల లక్ష్మయ్య కొండమల్లేపల్లి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న ,ఆదివారం పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు గౌరు వెంకటేశ్వర్లు రాణి, అంకి శెట్టి శేఖర్ ధనలక్ష్మి, దుండిగళ్ళ వెంకటేశ్వర్లు పద్మ, దుండిగళ్ళ అశోక్ మాధవి, విడియాల వెంకటేశ్వర్లు రజిత, విడియాల రామయ్య జ్యోతి, వాస తిర్పతయ్య నీరజ, బోనగిరి వెంకటేశ్వర్లు శాంతి, ముచ్చర్ల వెంకన్న లక్ష్మమ్మ, బురుగు హరిప్రసాద్ పద్మ ,దొడ్డి నగేష్ రమాదేవి ,మిడియాల యశ్వంత్ మల్లిక,లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులుపై పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీని కలిసిన ఆదిత్య నగర్ కాలనీ వాసులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా ఆదిత్య నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్లను వేయాలని, కరెంట్ అంతరాయం పై చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్స్ ఆ విధి దీపాలను ఏర్పాటు చేయాలని, పి ఏ స్ఆ చైర్మన్ గాంధీని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.? మాట్లాడుతూ అదిత్య నగర్‌లో అన్ని రకాలట మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకు వస్తామని,కాలనీ లో నెలకొన్న మంచి నీటి సమస్యను త్వరిత గతిన పరిష్కరిస్తామని.ఎక్కువ ప్రెజర్ తో నీటి విడుదల చేస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మంచి నీరు వదలడం జరుగుతుంది అని , ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తామని ,విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారానికి సత్వరమే చేపట్టేలా ప్రణాళికలు చేపట్టాలని, పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని , కొత్త రోడ్డు లో త్వరలోనే వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆదిత్య నగర్ వాసులు ఖాసీం ,లియకత్ అలీ, మొయిస్, అజీమ్ బాయ్, సయ్యద్, మహ్మద్, అమీర్, రిజ్వాన్, అస్లాం, నవాబ్, ఫజల్, స్నేహ,రాజేష్, అష్రాఫ్, నవీద్, చింటూ, మోహన్‌కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 4వ రోజు దేవి శరన్నావరాత్రిలో పాల్గొన్న అరెకెపూడి గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



మాదాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గా మల్లీశ్వరి దేవాలయం ప్రాంగణంలో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 4వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారి మండపంలో జరిగిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నప్రసాదాలు ఆరెకపూడి గాంధీ వడ్డించారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , శాంతి సౌభాగ్యలతో జీవించాలని చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ప్రసాద్, రవి చంద్రారెడ్డి, మహేందర్, శ్రీనివాస్ యాదవ్, భాను, అజిమ్, రాజు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అమ్మవారి మండపాలను సందర్శించిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



దసరా నవరాత్రి పండుగను పురస్కరించుకుని 4 వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో, విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమల్లో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు .ఈ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చందానగర్: సీనియర్ నాయకులు మిరియాలు రాఘవ రావు, సుప్రజ ప్రవీణ్, గోపాల్ యాదవ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.తారానగర్ కానుకుంట: శ్రీను, సాయి, విశాల్, బాలు, ఆకాష్, రవితేజ, రామేష్ తదితరులు పాల్గొన్నారు.నల్లగండ్ల హుడా: రవి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రఘు, ఇంజమూరి శ్రీనివాస్, సుభాష్, చింటూ, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బ్యాటరీ వాటర్‌ను యాసిడ్ పట్టుకున్న పోలీసులు

**చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సిబ్బంది**

**అడ్డంగా డబ్బు సంపాదించాలి అనే ఆలోచన మానుకోవాలి**

**నవాబు పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్**






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

టాస్క్ ఫోర్స్ పోలీసులు జరిపిన దాడిలో చట్టము చేతిలో చిక్కిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలమడ గ్రామంలో చోటుచేసుకుంది. నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని మూలమాడ గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా ఓ ఇంట్లో అక్రమంగా బ్యాటరీ నకిలీ వాటర్ బాటిల్స్ ను తయారు చేస్తున్నారని పక్కా సమాచారంతో ఆదివారం టాస్క్ ఫోర్స్, పోలీసులు జరిపిన దాడిలో 180 కాటన్ ల నకిలీ బ్యాటరీ వాటర్, యాసిడ్ బాటిల్స్ కాటన్ లు పట్టుపడడం జరిగిందన్నారు. ఒక్క 180 కాటన్ లలో 50 కాటన్ ల యాసిడ్ బాటిల్స్, 134 కాటన్ల బ్యాటరీ వాటర్ బాటిల్స్ పట్టుపడటం జరిగిందన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశతో మూలమాడ గ్రామానికి చెందిన బంట్వారం భోజిరెడ్డి తన ఇంట్లో నకిలీ బ్యాటరీ డిజిటల్ వాటర్, యాసిడ్ ల ను తయారు చేస్తున్నారని సమాచారం ఉందని తెలిపారు. పక్క సమాచారం తోనే ఆదివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, నవాబుపేట్ పోలీసులు వారి ఇంటి పై దాడులు జరిపి సుమారు 134 కాటన్ ల నకిలీ బ్యాటరీ డిస్టిల్ వాటర్ బాటిల్స్, 50 కాటన్ల యాసిడ్ బాటిల్స్ కాటన్ లను టీఎస్ 34 టీ 7010 నెంబర్ గల అశోక్ లిలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. ఈ నకిలీ బ్యాటరీ వాటర్ ను కాలీ బాటిల్స్ లో నింపి తాండూర్ తదితర ఆటోమొబైల్స్ దుకాణాలలో అధికంగా ఉండే చోట అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఈ పట్టుబడిన నకిలీ వాటర్ సుమారు 90 వేల విలువ కలిగి ఉంటుందని అన్నారు. అక్రమ బ్యాటరీ వాటర్ తయారు చేస్తున్న బంట్వారం భోజిరెడ్డి, వాహన యజమాని రవికిరణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. డబ్బులు సులభంగా సంపాదించాలని ఈ విధంగా ఎవరైనా అక్రమ వ్యాపారం చేస్తే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అన్నమయ్యపురంలో నాదబ్రహ్మోత్సవ్ - ఆకట్టుకున్న సాందీప్, స్వరజ సంకీర్తనలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



అన్నమాచార్య భావనా వాహిని అన్నమయ్యపురంలో పద్మశ్రీ డా.శోభా రాజు ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 3 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు "నాదబ్రహ్మోత్సవ్- 2024" ను వైభవోపేతంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే! కార్యక్ర మంలో భాగంగా నాల్గవ రోజు అక్టోబర్ 6 వ తేదీన ప్రముఖ నేపథ్య గాయకులు సాందీప్ స్వరజ ఆలపించిన విష్ణుడొక్కడే, తందనాన అహి, నారాయణ సగుణ వంటి అన్నమాచార్య సంకీర్తనలతో అలరించారు. కీబోర్డ్‌తో మారుతి కిరణ్ , తబలాతో శ్రీనివాస్ వాద్యసహకారం అందించారు. ఈ కార్యక్రమానికి మీడియా సాంస్కృతిక సలహాదారు కె.వి. రమణాచారి ఐ ఏ. ఎస్. ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గౌరవ అతిథిగా ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగసూరి వేణుగోపాల్ విచ్చేశారు. గౌరవ, ముఖ్య అతిథులు పద్మశ్రీ డా.శోభారాజు చేస్తున్న నాదబ్రహ్మోత్సవ్ కార్యక్రమాలను, అన్నమాచార్య భావనా వాహిని సంస్థ చేస్తున్న సంకీర్తనా ప్రచారాన్ని కొనియాడారు. అనంతరం తీర్థప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

# కామారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్గా మద్ది చంద్రకాంత్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి నీ నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డికి చెందిన చంద్రకాంత్ రెడ్డి షబ్బీర్ అలీ అనుచరుడు. నిజాంసాగర్ కు చెందిన ప్రదీప్ రేసులో ఉన్నప్పటికీ పదవి చంద్రకాంత్ రెడ్డిని వరించింది.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా నియామకమైన బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, డైరెక్టర్ రమేష్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు,మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చందుపట్ల విఠల్, చంద్రాగౌడ్ ,సొసైటీ డైరెక్టర్ గుట్ట మల్లేశం, మాజీ సర్పంచ్ వెంకటేశం కాంగ్రెస్ నాయకులు అరుణ్ శర్మ,నరేందర్, చంటి గౌడ్ లు పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ బీబీపేట్ మండలానికి చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# ముదిరాజులు ఐక్యమత్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి గెలుపొందాలి

**- పార్టీలకతీతంగా ముదిరాజులను గెలిపించాలి**

**- ముదిరాజుల ఐక్యతను నిరూపించాలి**

**- ఏ పార్టీలో ముదిరాజులు ఉన్నా మన హక్కుల కోసం పోరాడాలి**

**- అగ్ర కులాల అణగదొక్కే ధోరణిని ఎదురించాలి**

**- ముదిరాజ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశం**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి





వివేక వంతులు ఎప్పుడైనా గతాన్ని వదిలి భవిష్యత్తును అనుకూలంగా మార్చుకోవాలి. స్థానిక సంస్థలకు వెళ్ళే ముందు కుల గణన చేస్తామని ప్రస్తుత సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభల్లో హామీ ఇచ్చారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నేపల్లిలో చాయి ఇన్ బంకెట్ హాల్ లో వికారాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గొట్టిముక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభను ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశం హాజరయ్యారు. విద్య ఉపాధి ఆరోగ్యం రాజ్యాధికారం దిశగా ముదిరాజ్ సంఘం నాయకులు పయనించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు రాజ్యాధికార దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ముదిరాజులు అడుక్కునే స్థితికి దిగజారకుండా శాసించేలా ఎదగాలనీ యన్నారు. కింది స్థాయి నుండి ముదిరాజ్ లీడర్ గా ఎదిగేందుకు మనమే సహకరించుకోవాలనీ,ముదిరాజ్ జాతి ఎదిగేందుకు హక్కులు సాధించడానికి పరస్పరం సహకరించాలనీ అన్నారు.ముదిరాజులను బిసి డి నుండి బిసి ఎ కు మార్చాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కోరడంలోహా కాసాని జ్ఞానేశ్వర్ చొరవ మరవలేదన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలో సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి బిసి డిక్లరేషన్ చేసినప్పుడు ముదిరాజులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టుల కమ్యూనిస్టులే

**పల్లా దేవేందర్ రెడ్డి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి**




దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దేవరకొండ పార్టీ కార్యాలయంలో పల్లా పర్వత రెడ్డి భవన్ లో జరిగిన నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని అన్నారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, దేశంలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య ప్రజలు పండగలు కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్ చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూల విధానాల అవలంబిస్తుందని ఆరోపించారు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు పండగలు కూడా చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు సమూలంగా మార్చి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం హరించి వేసిందని అన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ,పెన్షన్ల పెంపు ,రైతు భరోసా ఇలాంటి హామీలు తక్షణమే అమలు చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి
ఎస్ కనకాచారి అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ జిల్లా కౌన్సిల్ సభ్యులు యండి మైనుద్దీన్,తూమ్ బుచ్చిరెడ్డి, పోలే వెంకటయ్య. బొమ్మ అచ్చయ్య , ఉప్పునూతల వెంకటయ్య నూనె రామస్వామి, వలమల ఆంజనేయులు, కే జయరాములు, పాండురంగారెడ్డి, నూనె వెంకటేశ్వర్లు జూలూరు వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 5వ రోజు బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ పక్షపాతిగా వ్యవహరిస్తుందన్నారు. అధికారం చేపట్టిన మొదటి రోజే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మహిళలు బతుకమ్మ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించిన మహిళలను ఆయన అభినందించారు. బతుకమ్మలు అందంగా పేర్చి ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. మొదటగా బతుకమ్మ లు తీసుకువచ్చిన 100 మందికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. వేడుకలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నాయకులు గట్టు శ్రీనివాస్, ముదిరెడ్డి రమణారెడ్డి, నేరెళ్ళ మధు గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, గుండా శ్రీధర్, చల్లా లక్ష్మీకాంత్, పోల రాధాకృష్ణ, చిలుకల శ్రీనివాస్, సింగిరికోడ ప్రదీప్, పబ్బతి వేణుమాధవ్, తల్లాడ సోమన్న, చిలుకల స్వాతి, గుండా ఉపేందర్ , గుండా సుధా మాధురి, సోమా లక్ష్మి, లకుమారపు పద్మజ,గుమ్మడ వెల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగే శరన్నవరాత్రులకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఆహ్వానించిన పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు**

**శరన్నవరాత్రుల్లో పాల్గొనాలని కోరిన ఆర్యవైశ్య సంఘం నాయకులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దుర్గామాత ప్రతిష్టించి జరుగుతున్న శరన్నవరాత్రుల కార్యక్రమాల్లో దేవరకొండ ఎమ్మెల్యే నినావాతు బాలు నాయక్ పాల్గొనాలని ఆహ్వానం పలుకుతూ ఆహ్వాన పత్రాన్ని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఇమ్మడి భద్రయ్య కర్నాటి పురుషోత్తం నీల బుచ్చయ్యలు ఆదివారం ఎమ్మెల్యేలు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు.
దేవి శరన్న నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరగనున్న దేవి శరన్న నవరాత్రుల మహోత్సవ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ని ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే సైతం తప్పక హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదెళ్ల వెంకటేశ్వర్లు గౌరవాధ్యక్షులు పానుగంటి మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి కొత్త సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుద్దేటి జంగయ్య, కోశాధికారి సముద్రాల ఆనంద్,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదేళ్ళ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బ రావు,ఉప అధ్యక్షులు గోవింద్ కొండయ్య,దేవరకొండ కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య,ఇమ్మడి భద్రయ్య, కర్నాటి పురుషోత్తం,ప్రజా ప్రతినిధులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**2004 - 05 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**ఒకే వేదికపై చిన్ననాటి స్నేహితులు**

**ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకొని**

**తరగతి గదిలోకి వెళ్లి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్న విద్యార్థులు**

**గడిచిపోయిన కాలం బాల్యం స్నేహం మరపురానిది**

**ఆనాటి ఉపాధ్యాయుల బోధన భవిష్యత్తుకు బంగారు బాటలు**

**మధుర అనుభూతి జీవితాంతం గుర్తుంచుకుంటాం**

**ప్రతి ఉపాధ్యాయులను సన్మానించుకున్న పూర్వ విద్యార్థులు**

దేవరకొండ నీలగిరి వార్త

చిన్ననాటి స్నేహితులు ఒకే వేదికపై ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.డిండి మండలంలోని చెరుకుపల్లి జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసి ఒకరి ఒకరు యోగక్షేమాలు తెలుసుకొని సరదాగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి బోధన చేసిన ఉపాధ్యాయులు గోప్యనాయక్ డిండి ఎంఈఓ లోక్య నాయక్, వాసుదేవ్ ,వెంకటేశ్వర్లు కొండలు మాట్లాడుతూ బాల్యదశ లో ఏర్పడిన స్నేహంలో కల్మషం ఉండదని తాము బోధన చేసిన చిన్నారులు నేడు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఉన్నత స్థితిలోకి చేరుకోవడం తమకు ఎంతో సంతోషం ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తాము సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం కొంత సమయాన్ని తీసుకున్నామని పూర్తిస్థాయిలో విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపారు భవిష్యత్తులో సైతం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు బ్యాచ్ విద్యార్థులు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వెల్దుర్తి శీను, వింజమూరు వెంకటేశ్వర్లు, మీసాల ప్రదీప్ కుమార్, వింజమూరు శ్రీను, విద్యార్థినీలు సంగీత, శోభ, వినోద, కరుణ ,రేష్మ, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయే వరకు కాంగ్రెస్ పార్టీలోనే వుంటాను - కార్యకర్తల పేమాభిమానాలే నా బలం - బలగం

**మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి.**

**మున్సిపల్ అధికారులతో కలిసి వార్డులలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.**

**త్వరలోనే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

తాను చనిపోయే వరకు కాంగ్రెస్ పార్టీ లోనే వుంటానని పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలే తన బలం బలగమని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం సూర్యాపేట లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు, నాయకుల సమావేశంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తుందని అన్నారు. పేదలకు ఇళ్లు కట్టించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు అమలుచేసిందని అన్నారు.
సూర్యాపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు ప్రజల కోసం పనిచేయాలని, ప్రతి వార్డులో ప్రజా సమస్యలు తనకు తెలియజేస్తే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. త్వరలోనే దసరా పండుగ తరువాత సూర్యాపేట మున్సిపాలిటీ లోని ప్రతి వార్డులో అధికారులతో కలిసి పర్యటించి, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తానని చెప్పారు. తమ విధులను సక్రమంగా నిర్వహించని మున్సిపాలిటీ కార్మి కులు , సిబ్బంది తమ వైఖరి మార్చుకుని , పారిశుధ్య పనులు సరిగా, చేయాలని అన్నారు. మున్సిపాలిటీ ని ప్రక్షాళన చేస్తామని అన్నారు . వార్డులలో వీధి దీపాలు ఎన్ని అవసరం అయితే అన్ని వీధి దీపాలు వేసే విధంగా చర్యలు చేపడుతానని అన్నారు.
పార్టీ నాయకులు ఐకమత్యంతో పనిచేసి ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు కృషి చేయాలని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట మున్సిపాలిటీ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా వార్డులలో వున్న సమస్యలను కౌన్సిలర్ లు, వార్డు ఇంఛార్జ్ లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి దృష్టి కి తీసుకుని వెళ్లారు. మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, పారిశుధ్య పనులు కూడ సరిగా జరగడం లేదని అన్నారు. గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ అమలు జరగకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.
వార్డులలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై తమకు సమాచారం ఇవ్వడం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పలువురుకౌన్సిలర్‌లు,వార్డునాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నాలుగవ రోజు దుర్గామాత నవరాత్రులు

**శ్రీ వాసవి మాత మహా గౌరీ అలంకరణ**

**శ్రీ రాజరాజేశ్వరి మాత గాయత్రి అవతారంలో భక్తులకు దర్శనం**

**పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**పూజలో పాల్గొన్న దంపతులు**

**ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్న ప్రసాదం**



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 4 వ రోజు ఆదివారం శ్రీ వాసవి మాత మహా గౌరి అలంకారంతోను రాజేశ్వరి మాత గాయత్రి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చాయి. ఉదయం 5 గంటలకు సుప్రభాతం108 మంది వాసవి మహిళలచే వివిధ రకాల ప్రసాదాలు తీసుకొచ్చి నైవేద్య కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నిమిషాలకు సహస్ర కుంకుమార్చన తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిపల్లకి సేవ దేవాలయ ప్రాంగణంలో భక్తులచే నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం కార్యదర్శి గుద్దేటి జంగయ్య కోశాధికారి సముద్రాల ఆనంద్ దాచేపల్లి రమేష్ కల్పన, కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం



సభ్యులు సముద్రాల సహదేవ్, ఉప్పల శ్రీనివాసులు శ్రీలత ,బండారు జనార్దన్ మోహనమ్మ ,నీల బాలస్వామి కవిత, నీలా హరిబాబు మాధవి , నీల రవికుమార్ స్వాతి , మిర్యాల భర్తయ్య ,నీల అశోక్, బెల్లూరి సునీత ధనరాజ్ కొరివి లక్ష్మయ్య యశోద, వాసవి మహిళా సభ్యులు చీదెళ్ళ శ్రీదేవి, బెజవాడ మల్లేశ్వరి ,గార్లపాటి రజిని, కుంచకూరి సంధ్య , వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు తణుకునూరు విజయ, కార్యదర్శి మంచికంటి పద్మ, కోశాధికారి కుంచకూరి శిరీష , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మహిళలకు దసరా కానుకలను అందించిన మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రామ్ సింగ్

**కోలాటా బృందానికి చీరలు బహుకరణ**



దేవరకొండ నీలగిరి వార్త

పండగలు ఆనందాలతో జరుపుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామ్ సింగ్.
దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో మహిళలు కోలాటం నేర్చుకున్నారు. చీరలు కావాలని మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ గారికి కోరగా వారు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి సూచన మేరకు వారికి నేడు చీరలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్ .గ్రామస్థులు. మహిళలు ఉన్నారు.

## పరామర్శ





నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 06:

మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నాటి రామలింగం, మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దండిగ నాగమణి భర్త మాజీ సర్పంచ్ దండిగ వెంకటయ్య ఇటీవలే అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ , జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పానగంటి రజినీ వెంకన్న గౌడ్ పూల వెంకటయ్య, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, మాజీ ఎంపిటిసి అన్నెపాక సరిత కిరణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ పై సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి



నీలగిరి వార్త /అక్టోబర్ 06/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

సూర్య రశ్మి నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే సోలార్ ఏర్పాటు కి కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శివ సాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధా శ్రీనివాస్ గుప్తా అన్నారు ఆదివారం స్థానిక సమ్మిడి వీరారెడ్డి ఫంక్షన్ హాల్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అవగాహన కల్పించి మాట్లాడారు మిర్యాలగూడలో ప్రతి ఇంటికి సోలార్ అందించేందుకు రూపాయలు 78000 సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు సోలార్ ఏర్పాటు కి 2,06,400=00 రూపాయలు అవుతుందని ప్రభుత్వం అందించే సబ్సిడీ పోను లక్ష 30 వేలకు సోలార్ అమర్చడం జరుగుతుందన్నారు దీని ద్వారా నెలకు 300 యూనిట్ల నుంచి 450 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసుకొని గృహ అవసరాలకు వినియోగించుకోవచ్చు అన్నారు సోలార్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడంతో పాటు పరిమిత కరెంటు కాకుండా ఆ పరిమితంగా కరెంటు వాడ ుకోవచ్చు అన్నారు మిగిలిన కరెంటు ని రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ జి.వి గుప్తా, నాగు బండి విశ్వనాథం,,మాశెట్టి భాస్కర్, బైరు రమేష్, మద్ది రవి, అశోక్, నక్క రాజు,గోవిందరెడ్డి, యుగేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పెట్రోల్ దొంగలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో నడిబొడ్డున ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిత్యం పెట్రోల్ చోరీ అవుతుంది. పట్టణం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు తదితరులు గెస్ట్ హౌస్ లో స్థలం ఉందని అక్కడ బైకులు నిలుపుతున్నారు. వాహనాలు భద్రంగా ఉంటాయని ఇక్కడ పార్కింగ్ చేసి వెళ్తే తీరా వాహనంలో ఉన్న పెట్రోల్ చోరీ జరగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఓ వ్యక్తి వాహనాల్లో నుంచి పెట్రోల్ తీస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఇకనైనా గెస్ట్ హౌస్ కి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని భద్రత పెంచాలని వాహనదారులు కోరుతున్నారు.

## 8న కలెక్టరేట్లో బతుకమ్మ సంబరాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కలెక్టరేట్లో ఈనెల 8న మంగళవారం జనహిత గణేష్ మండలి, ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులు సొంతంగా బతుకమ్మ తయారు చేసి తీసుకురావాలని సూచించారు. శాఖల వారీగా తీసుకువచ్చిన బతుకమ్మలలో నుంచి ఉత్తమమైన మూడింటిని ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామన్నారు.


## 8న కలెక్టరేట్లో బతుకమ్మ సంబరాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కలెక్టరేట్లో ఈనెల 8న మంగళవారం జనహిత గణేష్ మండలి, ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులు సొంతంగా బతుకమ్మ తయారు చేసి తీసుకురావాలని సూచించారు. శాఖల వారీగా తీసుకువచ్చిన బతుకమ్మలలో నుంచి ఉత్తమమైన మూడింటిని ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామన్నారు.


## శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజు అయిన ఆదివారం నాడు అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, దీప, ధూప, నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. గంగా లక్ష్మీనారాయణ- అరుణ్ సెట్ కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు, దీక్ష స్వాములకు, అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు భవానీ మాల ధరించిన దీక్ష స్వాములు, అమ్మ స్వాములు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## గురు బసంత్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

స్వర్గీయ గురు బసంత్ స్మారక సీనియర్స్ క్రికెట్ టోర్నమెంట్ను బాన్సువాడ శాసనసభ్యుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజులు ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం జరిగిన క్రికెట్ టోర్నీని బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ గురు బసంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారందరు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుడిగా, విద్యావేత్తగా, గురు బసంత్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బసంత్ జ్ఞాపకార్థం క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, ఎరువాల కృష్ణారెడ్డి, కాలేక్, ఏ జాజ్, క్రీడాకారులు బాల్ నాథ్, దేవేందర్ ,రమణ, ఐయాజ్, ఆమెన్, వాజిద్, పైసల్, తదితరులు, పాల్గొన్నారు.

# సింగరేణిలో నిరసన దీక్ష.. పోలీసులతో తీవ్ర వాగ్వాదం

### కాంగ్రెస్ 420 పార్టీ- బాల్క..





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

సింగరేణి 2023,24 వార్షిక 4701 కోట్ల నికర లాభాల్లో 2289 కోట్ల కోత విధించి, 2412 కోట్ల పైన లాభాల వాటా ప్రకటించి కార్మికులను మోసం చేసింది రాష్ట్ర ప్రభుత్వం అంటూ భారత్ రాష్ట్ర సమితి నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దగా చర్యలకు పాలుపడుతున్నట్లు అందుకు నిరసనగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో రామగుండం కేంద్రంలోని టీబిజిక్స్ కార్యాలయం వేదికగా ఆదివారం నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అసిఫాబాద్ శ్యాసనసభ్యురాలు కోవ లక్ష్మి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుగంట చందర్, పుట్ట మధు, బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్, బాల్క సుమన్ లు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రగతి పదంలో సింగరేణి ప్రయాణించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కడుపు కొడుతుందని మండిపడ్డారు. సంపూర్ణమైన హామీలతో అసంపూర్ణమైన కార్యానికి పాలుపడుతు ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. సింగరేణికి వచ్చిన నికర లాభాల నుండి 33శాతం కార్మికులకు చెల్లించకుండా కేవలం 16శాతం మాత్రమే కార్మికులకు చెల్లించి కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. స్వయంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మీడియా సమావేశంలో సింగరేణి లాభాల వాటను ప్రకటించారని దాని ప్రకారమే కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సింగరేణికి 4వేల 7వందల 1 కోటి రూపాయల నికర లాభాలు వస్తే 24వందల 12 కోట్ల రూపాయలను మాత్రమే కార్మికులకు పంచారని అన్నారు. మిగతా డబ్బులను ప్రభుత్వం ఎందుకు పక్కన పెడుతుందని దేనికి ఖర్చు చేస్తారని ఆయన ప్రశ్నించారు. దీంతో లాభాల వాటలో సింగరేణి కార్మికులు ఎంతో నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో కంటే సింగరేణికి అధిక లాభాలు ఎక్కువ వచ్చినప్పటికీ ప్రభుత్వం కార్మికులకు చెల్లించడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్న సమయంలో ఎవ్వరు ఎటువంటి కార్యక్రమాలు చేసిన ఎవరిని ఇబ్బంది పెట్టలేదని,కార్మిక క్షేత్రంలో కార్మికులకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తే పోలీస్ యంత్రాంగం తమను అడ్డుకుంటుందని, అన్యాయం జరిగింది అని చెప్పడానికి ఎవరిని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా నికర లాభాల వాటాలో నుంచి 33శాతం సింగరేణి కార్మికులకు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.కోల్ బెల్ట్ కరువు పరిస్థితులకు చిరునామాగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని, అతి గతి లేని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రకటనలు తప్ప జరుగుతోంది ఏమిటి అని ప్రశ్నించారు. ఉచిత బస్సు పేరిట ప్రచారం చేసి ఉన్న బస్సులను తాగించి ప్రజల రవాణాకు అవసరమైన బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ 420 పార్టీ అని మూసి పేరుతో నోర్లు మూపిస్తున్నారు, హైడ్రా కూల్చివేతలు బెదిరింపులతో కాంగ్రెస్ కమిషన్ల పంపకాలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అభయ హస్తం కాదు బసమసురుల హస్తం అంటూ రేవంత్ రెడ్డి కాదు రాక్షస రాజు అంటూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టి బి జి కె ఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, జనరల్ సెక్రెటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కేంద్ర ఉపాధ్యక్షులు బడికల సంపత్, ఆర్ జి వన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, ఆర్.జి 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఆర్ జి త్రీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, పెట్టెం లక్ష్మణ్, మేడిపల్లి సంపత్, జంగిల్ రవేందర్, ఓ రాజశేఖర్, మల్రాజు శ్రీనివాసరావు, బడితెల సమ్మయ్య, ఎల్.వెంకటేష్, పొలాడి శ్రీనివాసరావు, ఐ.సత్యం, శేషగిరి, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, నడిపెల్లి విజిత్ రావు, జే రవి, ఎం రాజేశం, కార్పోరేటర్ గాదం విజయ, కృష్ణవేణి,సోమారపు విజయలక్ష్మి, కవితా సరోజిని, సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూలు(యారన్) డిపో మంజూరు పట్ల కాంగ్రెస్ హర్షం



### వేములవాడలో సీఎం మంత్రి పొన్నం విప్ ఆది చిత్రపటాలకు పాలాభిషేకాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ కేంద్రంగా యారన్(నూలు) డిపోను ఏర్పాటు చేసి రూ 50 కోట్ల నిధులను కేటాయించి నందుకు గాను సిఎం రేవంత్ రెడ్డి కి అందుకు కృషి చేసిన మంత్రులు బట్టి విక్రమార్ శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ కి ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆదివారం కృతజ్ఞతలు తెలిపి రాజన్న ఆలయం ముందు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ లు మాట్లాడుతూ యారన్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం వ్యక్తం అవుతుందని తెలిపారు దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరిందని ఇక వారి కష్టాలు తీరనున్నాయని వారన్నారు వేములవాడ కేంద్రంగా యారన్ డిపోను ఏర్పాటు చేయడం వలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలోని సుమారు 30 వేల మరమగ్గాల కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరనున్నదని చెప్పారు యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారుల పై ఆధారపడకుండా నేరుగా వారి ఉపాధి లభిస్తుందన్నారు మరమగ్గాల కార్మికులకు అవసరమగు నూలును టెస్కో క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేసి వస్త్రాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పారు దసరా కానుకగా నూలు డిపోను మంజూరు చేసి రూ 50 కోట్ల నిధులను కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇప్పపుల అజయ్ నాయకులు సంఘ స్వామి యాదవ్ పాత సత్యలక్ష్మి కనికరపు రాకేష్ పులి రాంబాబు గౌడ్ గూడూరి మధు తోట రాజు ముప్పిడి శ్రీనివాస్ కోలకాని రాజు నాగుల రాము గౌడ్ ముప్పిడి శ్రీధర్ నాగుల విష్ణు దాడి మల్లేశం పీర్ మహమ్మద్ పుల్కం రాజు జడల శ్రీనివాస్ కొక్కుల బాలకృష్ణ వస్త్రాది కృష్ణ వలి అంబాటి చందు నాగుల మహేష్ బైరి సతీష్ పండు పోన్ చెట్టి శంకర్ వెంకన్న సాయి తదితరులు ఉన్నారు.

## రోడ్డు నిర్మాణంతో ప్రజలు హర్షం..





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి మార్కెట్ కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ నుండి సాయిబాబా ఆలయం వరకు పూర్తయిన బిటి రోడ్డుతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం లేక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సుమారు మూడు వందల మీటర్లకు 20 లక్షల రూపాయలు వెచ్చించి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణం పనులు జరిగాయి. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ సుమతి, ఏ.ఇ అచ్చుత్ లు ప్రత్యేక పరివేక్షణలో నాణ్యమైన నిర్మాణాలకు నిలువుటద్దంల నిలిచిన ప్రముఖ కాంట్రాక్టర్ సిరాజ్ ఉర్ రెహ్మాన్ కాంపెణి రోడ్డు పనులను నాలుగు రోజుల్లో పూర్తి చేసింది. ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేవలం రాత్రి సమయంలో పనులు ముమ్మరంగా మొదలై పూర్తి కావడంతో ప్రజలు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ దసరా ఉత్సవాల నేపథ్యంలో అత్యధిక ప్రజలు ఈ మార్గంలో కాలినడకన నడుస్తారు.

## తప్పుదోవ పట్టిస్తున్నారు- సీతారామయ్య...




నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సింగరేణి యాజమాన్యం గతంలో లాభాల వాటా స్థూల లాభం చెప్పకుండా ఇన్వెస్ట్మెంట్ పోను మిగిలినటువంటి నికర లాభాన్ని కంపెనీకి వచ్చిన లాభాలుగా చూపిందని అన్నారు. అందులో పర్సంటేజ్ ఇవ్వడం జరిగింది కానీ ఈ సంవత్సరం మొత్తం లాభాలు 4701 కోట్లు చూపిస్తూ దానిలో పెట్టుబడులు పోను మిగిలిన 2412 కోట్లు రూపాయలో 33% వాటా పంచితే కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టించడానికి వచ్చిన లాభం మీద తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలింద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ నాయకులు. జెట్టి మల్లయ్య, పిట్ సెక్రటరీ, మర్రి కుమార్, యాదవ్, ప్రభాకర్, ఆంథోని దినేష్, సదుల సంపత్, గుమ్మడి సంపత్ కాంట్రాక్టు సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు..

## సీఎం చిత్రపటానికి పాలభిషేకం...



నీలగిరి వార్త:

బకాయి వేతనాలు ప్రభుత్వం విడుదల చేయడం పట్ల జీపీ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామ పంచాయతీ కార్మికులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సం దర్భం గా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమకు గత పదినెలల బకాయి వేతనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించామన్నారు. పంచాయతీ శాఖ మంత్రి సీతక్కకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి పారిశుధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల కొరకు దసరా పండుగ కానుకగా నిర్ణయం తీసుకొని ఒకేసారి బకాయి వేతనాలను మంజూరు చేయడం తమ కుటుంబాలకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్లు గుండె శేఖర్,సాయికుమార్, వాటర్ మెన్ మంజూర్,జిపి కార్మికులు స్వామి ,రత్నయ్య, సుందర్ తదితరులు ఉన్నారు.

## భవాని మండపాలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ప్రతినిధులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పలు దుర్గామాత మండపాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ప్రతినిధులు దర్శించుకున్నారు. బాన్సువాడ ప్రజలందరినీ చల్లంగా చూసి ,అందరికీ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సంపూర్ణ ధన, ధాన్యాలు, సిరి సంపదలు, ప్రసాదించాలని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాత బాలకృష్ణ ,కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ మండల అధ్యక్షులు మంత్రి గణేష్ , యువజన కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు మొహమ్మద్. యూనుస్ ,బాన్సువాడ పట్టణ కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ . టి సెల్ కో ఆర్డినేటర్ అంబర్ సింగ్ , , యువజన నాయకులు కొండని రాము , వాసిఫ్ , సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

